నేడు ఉమ్మడి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటన

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఉమ్మడి జిల్లాకు రానున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ఆయన మొదట నిజాంసాగర్ నీటి విడుదల చేసి అక్కడి నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టును పరిశీలించనున్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరి హుజూర్‌నగర్‌లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.



ఇస్సాపల్లిలో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

తప్పులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపట్టాలి

» కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి తప్పులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపట్టాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని ఇస్సాపల్లి, పెర్కిట్‌లలో ఇందిరమ్మ ఇళ్ళ పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను, సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. దరఖాస్తుదారుల ఇళ్లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు స్వయంగా సందర్శించారు. పలు అంశాలను పరిశీలించి మొబైల్ యాప్‌లో వివరాలు నమోదు చేయించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివాసముంటున్న వారు వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే అలాంటి వారి వివరాలను సర్వే యాప్‌లో పొందుపర్చాలన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ పరంగా లబ్ధిచేకూర్చేందుకు వీలుగా వివరాలు నమోదులో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, తహసీల్దార్ గజానన్, ఎంపీడీవో సాయిరాం, అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లుల విడుదల

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను పెండింగ్, రెగ్యులర్ బిల్లులకు నిధులు విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 8వ తరగతి వరకు కుక్కింగ్ కాస్ట్‌కు గాను కోటి 88లక్షల 90వేల 679 రూపాయలు, సీసీహెచ్‌ల గౌరవ వేతనం 69లక్షల 58వేల బడ్జెట్‌ను నవంబర్ 2024 నెల వరకు మండలాల వారిగా ఎంఈవో, ఎస్ఎన్ఏ అకౌంట్‌లకు రిలీజ్ చేయడం జరిగిందని తదుపరి మండల విద్యాశాఖ అధికారులకు నిధులను మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు పీఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లులు విడుదల చేసేందుకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

7

» జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్





● ఇటీవల ఆల్ప్రాజోలంతో పట్టుబడిన నిందితులు



జోరుగా ఆల్ప్రాజోలం అక్రమ రవాణా!

» ఆల్ప్రాజోలం అక్రమ రవాణాపై కొరవడిన అధికారుల నిఘా

» ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యథేచ్ఛగా రవాణా

» అంతంత మాత్రంగా టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

» రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ దాడులతో ఉలిక్కిపడ్డ జిల్లా ఎక్సైజ్‌శాఖ

» జిల్లాలో తరచూ నమోదవుతున్న ఆల్ప్రాజోలం రవాణా కేసులు

సుభాష్‌నగర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో ఆల్ప్రాజోలం రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. కృత్రిమ కల్లు తయారీలో ఉపయోగించే ఆల్ప్రాజోలంను కొందరు అక్రమ రవాణా చేస్తూ దందా కొనసాగిస్తున్నారు. జిల్లాలో కల్తీకల్లు మాఫియాకు పెద్దల అండదండలు ఉండడంతో ఆల్ప్రాజోలం రవాణా సులభంగా మారింది. ఆల్ప్రాజోలం సుమారు కిలోకు రూ.10లక్షల వరకు పలుకుతుండడంతో ఎన్ని అడ్డంకులు వచ్చినా.. కొత్త దారులు వెతుక్కుంటూ అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. కిలో ఆల్ప్రాజోలం తేలిగ్గా రవాణా చేసుకొనే అవకాశం ఉండడంతో అక్రమ రవాణాదారులు రైలు, రోడ్డు మార్గం ద్వారా సులువుగా జిల్లాకు సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అడపాదడపా దాడులు చేస్తున్నా.. కొద్ది మొత్తంలో పట్టుబడుతున్నాయి. కల్లులో కలిపే కృత్రిమ పదార్థాలైన క్లోరోఫాం, డైజోఫాం ఆల్ప్రాజోలంలో జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణా జరుగుతున్నాయి. గత ఏడాది జిల్లాలో భారీగా ఆల్ప్రాజోలం కేసులు నమోదయ్యాయి. కొన్ని కేసుల్లో సొంతశాఖ సిబ్బంది ప్రమేయం ఉన్నట్లు తేలింది. దీంతో ప్రమేయం ఉన్న సిబ్బందిని తొలగిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. అనంతరం కూడా ఎక్సైజ్‌శాఖలో కొందరు ఇంటిదొంగలు ఆల్ప్రాజోలం అక్రమ రవాణాలో పాలుపంచుకుంటున్నట్లు తెలిసింది. దాడుల సమాచారాన్ని ముందే అక్రమ రవాణాదారులకు చేరవేస్తుండడంతో ఆల్ప్రాజోలం సూత్రధారులు దొరకకుండా పోతున్నారు. ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ అధికారుల అండతోనే మత్తుపదార్థాల విక్రయదందా మూడు పువ్వులు.. ఆరుకాయలుగా కొనసాగుతుందనే ఆరోపణలున్నాయి. దీంతో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ అధికారులు నేరుగా వచ్చి బుధవారం బోధన్ పట్టణ కేంద్రంలో దాడులు నిర్వహించారు. 4కిలోల 30గ్రాముల ఆల్ప్రాజోలంను పట్టుకున్నారు. దీని విలువ సుమారు బహిరంగ మార్కెట్‌లో రూ.45లక్షల విలువ ఉంటుందని తెలిపారు. మహారాష్ట్రలోని హైమద్‌నగర్ ప్రాంతం నుంచి తీసుకువచ్చి తెలంగాణలో సరఫరా చేస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు.

రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ దాడులతో ఉలిక్కిపడ్డ జిల్లా అధికారులు

పక్కా సమాచారంతో బోధన్‌లో రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించడంతో జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు ఉలిక్కిపడ్డారు. తమకు ఎలాంటి సమాచారం లేకుండానే రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడిచేయడంతో కంగుతిన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు మంగళవారం అర్ధరాత్రి సమయంలోనే బోధన్ చేరుకుని ఆల్ప్రాజోలం రవాణా చేస్తున్న వారిని ఉదయం 6 గంటల్లోపే అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఆల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కృత్రిమ కల్లు ఎక్కువగా తయారవుతోంది. దీనికి అలవాటు పడ్డ మద్యం ప్రియులు ఈ కృత్రిమకల్లు లేనిదే ఉండకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి కల్లులో కలిపే మత్తుపదార్థాలను అక్రమంగా రవాణాచేసి జిల్లాలోకి చేరవేస్తున్నారు. ఇదంతా జిల్లా అధికారులకు తెలిసినా.. పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అడపాదడపా దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేయడంతో జిల్లాలో చర్చనీయాంశమైంది.

ఆల్ప్రాజోలం రవాణా అడ్డుకునేందుకు చర్యలు..



:చంద్రభాన్ నాయక్, ఇన్‌చార్జి ఎక్సైజ్ సూపరింటెండెంట్, నిజామాబాద్

ఆల్ప్రాజోలం అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపడుతున్నాం. చెక్‌పోస్టుల వద్ద ఎక్సైజ్ అధికారులతో తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశాలు జారీచేశాం. వీటితో పాటు ఇతర మార్గాల ద్వారా రాకుండా చర్యలు చేపడుతున్నాం. జిల్లాకు చెందిన టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించేలా ఆదేశించాం.

మత్తుదార్థాలన్నీ మహారాష్ట్ర నుంచే

మత్తుపదార్థాలైన ఆల్ప్రాజోలం, డైజోఫాం, క్లోరోఫాంలు మహారాష్ట్ర నుంచే సరఫరా అవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మహారాష్ట్ర నుంచే ఇతర జిల్లాలకు సరఫరా అవుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఉమ్మడి జిల్లాకు మహారాష్ట్ర అనుకుని ఉండడంతో ఈ మత్తుపదార్థాలు అక్రమంగా రవాణా చేయడానికి సులువుగా మారింది. సింథటిక్‌గా ఆల్ప్రాజోలంను తయారుచేసి మార్కెట్‌లో వదులుతున్నారు. మహారాష్ట్రలోని థానే, ముంబాయి, హైదర్ నగర్ తదితర ప్రాంతాల నుంచి జిల్లాలోకి మత్తుదార్థాలను అక్రమరవాణా దారులు వివిధ దారుల్లో గుట్టుచప్పుడు కాకుండా చేరవేస్తున్నారు. ముఖ్యంగా మహారాష్ట్ర వివిధ ప్రాంతాల నుంచి నేరుగా నాందేడ్‌లో డంప్‌చేసి అక్కడి నుంచి బోధన్, సిద్దిపేట్, సిరిసిల్లాలతోపాటు ఇతర జిల్లాలకు చేరవేస్తున్నారు. మహారాష్ట్ర బార్డర్‌లో చెక్‌పోస్టులు ఉన్నా.. అక్రమ రవాణాదారులు తమ తెలివిని ఉపయోగించి జిల్లాలోకి ఆల్ప్రాజోలంను సరఫరాచేస్తున్నారు. రోడ్డు మార్గంతో పాటు రైలుమార్గం ద్వారా తమ అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. జిల్లాకు చెందిన ఎక్సైజ్ అధికారులు

మిగతా 8వ పేజీలో...

సర్కారు బడుల్లో ఉపాధ్యాయుల ఫొటోలు





» పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఫొటోలను ప్రదర్శించాలని ప్రభుత్వం ఆదేశాలు

» బినామీ టీచర్లకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు

“ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఫొటోలను ప్రదర్శించాలని సర్కారు నిర్ణయించింది. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నియమించిన ఉపాధ్యా యుల స్థానంలో ఇతర ప్రైవేటు వ్యక్తులు పనిచేస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఒకరికి బదులు మరొకరు పనిచేస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం మరో కొత్త ఆలోచనతో ముందుకు వెళ్తుంది. విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయుల విషయంలో పారదర్శకత ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పాఠశాలల్లో ఆ పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల ఫొటోలను ప్రదర్శించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన సమయంలోనే ప్రతీ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల పేర్లు, విద్యార్హత, బోధన అనుభవం నోటీసు బోర్డులలో ప్రదర్శించాలని నిర్ణయించారు. పాఠశాలలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కోసం నోటీసు బోర్డులలో వివరాలు ఉంచేలా సూచించారు. పలు రాష్ట్రాలలో ఈ విధానం అమలు జరుగుతుండగా రాష్ట్రంలోనూ అమలు చేయాలని ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఆదేశాలను అమలు చేసేలా విద్యాశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివిలు, గురుకులాలు, ఆదర్శ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయుల ఫొటోలను ఆ పాఠశాలల్లో ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లాలో 5658 మంది ఉపాధ్యాయులు

జిల్లా వ్యాప్తంగా 1156 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 5658 మంది ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు. ఇందులో ఉన్నత పాఠశాలలు 255 ఉండగా, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 132, ప్రాథమిక పాఠశాలలు 769 ఉన్నాయి. కస్తూర్బా గాంధీ విద్యాలయాలు జిల్లాలో 27 ఉండగా మోడల్ స్కూల్స్ 10 ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు 200 మంది, ఎస్‌జిటిలు 2700 మంది, స్కూల్ అసిస్టెంట్‌లు 2300 మంది పనిచేస్తుండగా కెజిబివిలలో 330 మంది, మోడల్ స్కూళ్లలో 128 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

బినామీలు, డుమ్మా మాస్టర్లకు చెక్ పడేనా?

జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు అంతగా ఆసక్తిని కనబర్చడం లేదు. కొంత మంది ఉపాధ్యాయులు తమకు బదులుగా ఇతరులను పాఠశాలలకు పంపిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన ఆదేశాలతో బినామీ టీచర్లకు అడ్డుకట్ట పడే అవకాశాలు ఉన్నాయి. ఒకరికి బదులు మరొకరు పనిచేయకుండా పాఠశాలలు సమర్థవంతంగా నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. బదిలీలు జరిగినప్పుడు కొత్త ఉపాధ్యాయులు ఎవరు అనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియకపోవడంతో పాఠశాలలకు ఎవరు వస్తున్నారో, ఎవరు వెళ్తున్నారనే విషయం తెలియడం లేదు. దూర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లో ముగ్గురు

మిగతా 8వ పేజీలో...

డుమ్మా కొట్టే టీచర్లకు అడ్డుకట్ట..



: వెనిగళ్ల సురేష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఫొటోలను ప్రదర్శించాలని ప్రభుత్వ నిర్ణయం మంచిదే. దీనివల్ల పాఠశాలలకు డుమ్మాలు కొట్టే వారికి అడ్డుకట్ట పడి విద్యాబోధన గాడిలో పడుతుంది. ఫొటోల ప్రదర్శనతో పాటు జీవో అటెండెన్స్ కూడా అమలు చేస్తే బాగుంటుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా.

మంచి పరిణామం..



: గంగాధర్, యూటీఎఫ్ నాయకుడు

విద్యార్థి చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, విద్యార్హతలు ప్రదర్శించాలనే నిర్ణయం ఎంతో గొప్పది. విద్యావ్యవస్థకు ఈ పరిణామం ఎంతో మేలు చేస్తుంది. పాఠశాలలకు డుమ్మా కొట్టే వారికి, బినామీ టీచర్లకు ఈ నిర్ణయం వల్ల అడ్డుకట్ట పడనుంది.

ఆదేశాలను అమలు చేస్తాం..



: అశోక్, డీఈవో

ఉపాధ్యాయుల ఫొటోలు ప్రతీ పాఠశాలలో ప్రదర్శించేలా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమలు చేస్తాం. ప్రతీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఫొటోలను ఆ పాఠశాలల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటాం.



మాట్లాడుతున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శశిధర్‌రాజ్

ఈనెల 31లోగా టెండర్ ప్యాడీ పేమెంట్ చేయాలి

» రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శశిధర్‌రాజ్

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఈనెల 31లోగా టెండర్ ప్యాడీకి సంబంధించి పేమెంట్ చివరి తేదీ అని ఆలోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శశిధర్‌రాజ్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో రబీ 2022-23కు సంబంధించి టెండర్ ప్యాడీ లాట్-1, లాట్-2, లాట్-12లకు సంబంధించి రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ప్యాడీకి సంబంధించిన పేమెంట్ త్వరగా క్లియర్ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఓఎస్‌డీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్, డీఎస్‌వో, రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు. అనంతరం ఖానాపూర్, కాలూర్, శ్రీనగర్, అశోక్ ఫారమ్‌లో ఉన్న శ్రీతిరుమల శ్రీనివాస ఇండస్ట్రీస్, సిద్ధమ్మ రైస్ ఇండస్ట్రీస్, సిద్ధిరామేశ్వర ఇండస్ట్రీస్, శ్రీలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, శ్రీలక్ష్మినర్సింహా నారాయణి ఆగ్రో ఇండస్ట్రీస్‌లను ఆయన తనిఖీ చేశారు.

నగరానికి చేరుకున్న గోరక్షణ పాదయాత్ర

8

» ఘనస్వాగతం పలికిన భక్తులు



జిల్లాలో జోరుగా పేకాట!

» దాడులు ముమ్మరం చేసినా .. అదుపులోకి రాని జూదం

» పోలీసు కమిషనర్ బదిలీతో రెచ్చిపోతున్న నిర్వాహకులు

» జిల్లా కేంద్రంలోని శివారు ప్రాంతాలతో పాటు ధనికవర్గాలు నివాసం ఉండే ప్రాంతాల్లో పేకాట నిర్వహణ

» పేకాట స్థావరాలపై కానరాని టాస్క్‌ఫోర్స్ దాడులు

7

సంక్షోభంలో పాడి పరిశ్రమ!

» పెరుగుతున్న నిర్వహణ వ్యయం

» గిట్టుబాటు కాని ధరలు

» పాడి రైతులకు తప్పని నష్టాలు



బాధిత కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలి

● భీంగల్ తహసీల్దార్‌కు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సూచన



భీమ్‌గల్‌లో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేస్తున్న దృశ్యం

భీమ్‌గల్‌రూరల్, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎంజీ తండా పరిధిలోని కున్యాతండాలో బుధవారం రాత్రి బూక్యా మోతిలాల్ అనే వ్యక్తి ఇళ్లు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధం అయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో విలు వైన వస్తువులు, బట్టలు, బియ్యం, ఇతర వస్తువులు మంటల్లో కాలి పోయాయి. ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి భీమ్‌గల్ తహసీల్దార్ మహమ్మద్‌షబ్బీర్‌కు ఫోన్ చేసి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి అపద్బాంధు పథకం కింద తక్షణమే సహా యం అందించాలని, జరిగిననష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అం దించి ఇందరమ్మ పథకంలో భాగంగా మొదటి విడతలో ఇళ్లు మంజూరు చే యించి ఆదుకోవాలని తహసీల్దార్‌కు సూచించారు. ఎమ్మెల్యే మానవత దృక్ప థంతో రూ.5వేలు, అలాగే నిత్యవసర సరుకులు పంపడంతో వాటిని కార్య కర్తలు బాధిత కుటుంబానికి అందజేశారు.

గ్రంథాలయాలు ఆధునిక విజ్ఞాన భాండాగారాలు

● జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి



బోధన్ గ్రంథాలయంలో మాట్లాడుతున్న సంస్థ జిల్లా చైర్మన్

బోధన్‌రూరల్,డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు ఆధునిక వి జ్ఞాన భండాగారాలు అని గ్రంథాలయల సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అ న్నారు. గురువారం బోదన్ పట్టణంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన స మావేశంలో ఆయన మాట్లాడారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల అభివృద్ధి కోసం అవసరమైన వసతులు కల్పిస్తామన్నారు. గ్రంథాలయాలను డిజిటల్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోటీ పరీక్షల కోసం అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తెస్తామన్నారు. గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు అనేక రకాలుగా ఉపయోగపడతాయన్నారు. గ్రంథాలయాల అభి వృద్ధికి జిల్లా వ్యాప్తంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌ న్సిలర్ శరత్ రెడ్డి, గ్రంథపాలకులు శ్రావణ్, రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయ కులు తలారి నవీన్, ప్రమోద్, విష్ణువర్ధన్ రెడ్డి, దొడ్ల రవీందర్ రెడ్డి, గ్రంథా లయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థులు

జక్రాన్‌పల్లి, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సీనియర్ బెస్‌బాల్ పోటీలకు తొర్లికొండ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు నాగరాజు, నర్సిం హలు ఎంపికైనట్టు వ్యాయమ ఉపాధ్యాయుడు గంగామోహన్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో ఎన్‌టీఆర్ స్టేడియంలో ఈనెల 13వేం,ఇ 15వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బెస్‌బాల్ పోటీల్లో విద్యార్థులు పాల్గొం టారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాగరాజు,నర్సింహను ఎంఈవో శ్రీనివాస్, జిల్లా బెస్‌బాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి సొప్పారి వినోద్, వ్యాయమ ఉపాధ్యాయుడు గంగామోహన్, ఉపాధ్యాయులు, వీడీసీసభ్యులు అభినందించారు.

ఆలయంలో పాటలు పెడితే నోటీసులా..!?



భీమ్‌గల్‌లో పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న కాలనీవాసులు

భీమ్‌గల్, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పదవ వార్డులోని ప్రజ లు ఆలయంలో హిందుపాటలు పెండితే పోలీసులు నోటీసులు ఇచ్చారని గు రువారం పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా కాలనీ వా సులు మాట్లాడుతూ తమ కాలనీలో ఉన్న గుడిలో రోజు రెండు సార్లు పాట లు పెడుతామని, తమ కాలనీలో ఉంటున్న ఫాస్టర్ పోలీసులకు ఫోన్ చేస్తూ తమపై ఫిర్యాదు చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. ఆదే ఫాస్టర్ అనుమతి లేకుండా చర్చి నిర్వహిస్తూ రోజు ప్రేయర్ నిర్వహి స్తున్నా రని ఆ ఫాస్టర్‌పై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకో వడం లేదని అన్నారు. మున్సిపల్ అధికారులు తాము 10వార్డులో ఎవరికి కూడా చర్చికి అనుమతి ఇవ్వలేదని సమాచార హక్కు చట్టం ద్వారా తెలిపారు.ఈ విష యంపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించ లేదని అన్నా రు. హిందు దేశంలో హిందువులకు అన్యాయం జరగడం బాధకరమని అన్నా రు. ఇప్పటికైనా స్పందించి తమ సంఘ సభ్యులకు న్యాయం చేయాలని లేని ఎడల ఎస్సీఎస్టీ కమిషన్‌కి జాతీయ కమిషన్‌కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

పోతంగల్‌లో 20ట్రాక్టర్ల ఇసుక డంప్ సీజ్

కోటగిరి,డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండల కేంద్రంలో మం జీర నది రెండవ బ్రిడ్జి సమీపంలో అక్రమ ఇసుక డంప్‌ను గురువారం త హసీల్దార్ మల్లయ్య సీజ్ చేశారు. బ్రిడ్జి సమీపంలో 20ట్రాక్టర్ల ఇసుక అక్ర మంగా నిల్వ చేసినట్లు సమాచారం అందడంతో ఇసుకను సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుకను ఇళ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వ పనులకు అందిస్తామ న్నారు. ఇసుక కావాల్సిన వారు ట్రాక్టర్‌కు 600రూపాయల చొప్పున డీడీ చె ల్లించాలని సూచించారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసిన, డంప్ చేసిన ట్రాక్టర్లపై, యాజమానులపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

అదనపు గదుల నిర్మాణానికి నిధుల మంజూరు

ఏర్గట్ల, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రా మంలో పలు సంఘాలకు అదనపు గదుల నిర్మాణానికి రూ.10 లక్షలు ఎస్‌డీ ఎఫ్ నిధులు మంజూరు కాగా గురువారం కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాటా డుతూ గౌడ సంఘానికి రూ.5 లక్షలు, యాదవ సంఘానికి రూ.5లక్షలు బా ల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ నిధులు మం జూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్,రామాగౌడ్, ప్రభాకర్,భాను, సుదర్శన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయ ఆవరణలో అఘోర హోమం

ఎడపల్లి, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండల కేంద్రంలోని న యాబాదిలో గల నల్ల పోచమ్మ ఆలయంలో గురువారం గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అఘోర హోమం నిర్వహించారు. ఈ హోమం కార్యక్రమంలో ఎడపల్లి సహకారం సంఘం అధ్యక్షులు పోల మల్కా రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మాధవీ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, గ్రామ పెద్దలు కామప్ప, మోహన్‌రెడ్డి, ఎల్లయ్య యాదవ్, ఆత్మెల శ్రీనివాస్, రెడ్డి, పోతన్న, రాజు గుప్త గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బోధన్‌రూరల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ప్రభు త్వ ధ్యేయమని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. గురువారం బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో రూ.8లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో పొలం రోడ్డు పనులను ప్రారంభించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పంట పొలాలకు వెళ్లడానికి అనుకూలంగా రోడ్డు పనులకు ఎమ్మెల్యే సుదర్శ న్ రెడ్డి నిధులు మంజూరు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు లు నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ రెడ్డి, వసంత్, పల్లె న్న, నరేందర్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

● రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు



రుద్రూరులో మాట్లాడుతున్న కాసుల బాలరాజ్

కోటగిరి,డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠ వేస్తుందని, క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఆ గ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పేర్కొన్నారు. రుద్రూరు మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గురువారం సీఎం కప్ ఆటల పోటీ లను ఆయన ప్రారంభించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మార్చ్‌ఫస్ట్ నిర్వహించారు. అనంత రం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాపోటీల వల్ల ఇతర ప్రాంతాల క్రీడా కారులతో పరిచయాలు పెరిగి మానిసికోల్లాసం, శారీరక దారుఢ్యం కలుగు తుందన్నారు. క్రీడా పోటీలలో గెలుపోటములు సహజమని, గెలిచిన వారు జిల్లా స్థాయి పోటీలలో సత్తాచాటి మండలానికి మంచి పేరు తీసుకురావాల న్నారు. ఈ కార్యక్రమంలో వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, కాం గ్రెస్ నాయకులు ఇందూరి శేఖర్, అరుణ్ కుమార్, ఆయా శాఖల అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

క్రీడల్లో గెలుపోటములు సహజమని కోటగిరి తహసీల్దార్ గంగాధర్ పే ర్కొన్నారు. కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గురువారం సీఎం క ప్ పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రా మీణ ప్రాంతాలలో క్రీడాకారులను వెలికి తీసేందుకు ప్రభుత్వం క్రీడాపోటీల ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చి జిల్లా, రాష్ట్రస్థా యి పోటీలకు ఎంపిక కావాలని ఆయన పేర్కొన్నారు. వాలీబాల్ పోటీలలో యాద్గార్‌పూర్ జట్టు గెలువగా కోటగిరి రన్నర్‌గా నిలిచింది. కబడ్డీలో కోటగి రి జట్టు గెలుపొందగా దోమలెడ్గి రన్నర్‌గా నిలిచింది. ఖోఖోలో కోటగిరి గెలు వగా దోమలెడ్గి రన్నర్‌గా నిలిచింది. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు శ్రీనివాస్ రావు, శంకర్, ఆ యా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రాష్ట్రప్రభుత్వం ప్రజాపాలనవిజయోత్సవాల్లో భాగంగా ని ర్వహించిన సీఎంకప్ క్రీడలు కమ్మర్‌పల్లి మండలంలలో ముగిశాయి. రెండు రోజుపాటు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు సెమీఫైనల్‌కు చేరుకోగా గురు వారం మూడోరోజు ఫైనల్ గేమ్స్ పూర్తిఅయినట్లు క్రీడల నిర్వాహకులు తెలి పారు. కాగా విజేత జట్ల పేర్లను గురువారం ఉదయం 10 గంటలకు మండ లకేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహింపబడే కార్యక్రమంలో ప్రకటిస్తూ బహుమతులు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో రాజా శ్రీనివాస్ తెలిపారు. సీఎంకప్ విజేత జట్లకు కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి బహుమతులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వేల్పూర్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో బాలకిషన్ అన్నారు. గత మూడు రోజులుగా జరిగిన మండలస్థాయి సీఎం కప్ క్రీడలు గురువారం ముగిశాయి.. ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవంలో ఎంపీడీవో బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, అథ్లె టిక్స్ పోటీల్లో క్రీడాకారులు వారి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించడం అభినందనీ యమన్నారు.ఆయా క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టు క్రీడాకారులు ఈనెల 16నుంచి 21వ తేదీ వరకు జరగబోయే జిల్లాస్థాయి పోటీలలో పా ల్గొంటారన్నారు. అనంతరం ఆయా క్రీడల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానా లో గెలుపొందిన జట్లకు ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజేందర్‌తో కలిసి ఎంపీడీవో బాలకిషన్ బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో మండల స్పెషల్ ఆఫీసర్ దుర్గా భారతి, ఎంఈవో రేణుక, డిప్యూటీ తహసీల్దార్ మధు,ఏపీవోఅశోక్, ఎంపీవో సాయిలు, ప్రధానోపాధ్యాయుడు రాజన్న, వైద్య గణేష్, పీఆర్టీయూ సెక్రెటరీ నర్సింగ్‌రావు, కార్యదర్శి వినోద్, వ్యాయమ ఉపాధ్యాయులు రాజేందర్, సురేష్‌కుమార్, రాజేశ్వర్, గంగారెడ్డి, దేవసుకన్య,శరత్,సందీప్, ఆయాపాఠశాలల హెచ్‌ఎం పాల్గొన్నారు.

నవీపేట: గతరెండు రోజులుగా మండల కేంద్రంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడాపోటీలు గురువారం ముగిశాయి.స్థానిక జడ్పీహెచ్‌ఎస్ బాలుర పా ఠశాల ఆవరణలో సీఎంకప్ క్రీడాపోటీలకు సంబంధించి కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్,అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు.గురువారం సాయంత్రం ముగిసిన క్రీ డాపోటీలలో గెలుపొందిన జట్లకుబహుమతులు అందజేశారు.ఈకార్యక్రమం లో తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో నాగనాథ్, ఎంఈవో అశోక్, పీఆర్టీ యూ మండల అధ్యక్షుడు భూమయ్య, శివకుమార్, రవితదితరులున్నారు.

రెంజల్: క్రీడా పోటీలలో గెలుపోటములు సహజమని ఎంపీడీవో వెంక టేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించారు. క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహు మతులు అందజేశారు. కబడ్డీ బాలుర పోటీలలో మౌలాలి తండా ప్రథమ బహుమతి పొందగా రెండో బహుమతి రెంజల్ పాఠశాల కైవసం చేసుకుం దన్నారు. కబడ్డీ బాలికల విభాగంలో మొదటి బహుమతి రెంజల్ పాఠశాల, రెండవ బహుమతి కందకుర్తి పాఠశాల, ఖోఖో బాలుర విభాగంలో మొదటి బహుమతి నీలా పాఠశాల, రెండో బహుమతి కూనేపల్లి, ఖోఖో బాలికల వి భాగంలో రెంజల్ మొదటి బహుమతి, రెండో బహుమతి కూనేపల్లి, వాలీబా ల్ బాలుర విభాగంలో మొదటి బహుమతి వీరన్నగుట్ట, రెండవ బహుమతి సాటాపూర్, వాలీబాల్ బాలికల విభాగంలో మొదటి బహుమతి రెంజల్, రెండవ బహుమతి కందకుర్తి పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడాలు ఎంతో అవసరమన్నారు. శారీరక దారుఢ్యంతో పాటు వారి ఆరోగ్యాన్ని మెరు గుపర్చేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈవో ఆంజనేయులు, సూపరిండెంట్ శ్రీనివాస్, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్, ఎంపీవో రఫీ, వ్యాయమా ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ బోధన్ కన్వీనర్ కార్తీక్, యూ త్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గైని కిరణ్, ఉపాధ్యాయులు తదితరులు పా ల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: ఆలూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ టోర్నీ గురువారం ముగిసింది. తహసీ ల్దార్ నరేష్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. బాలుర కబడ్డీలో ఆలూర్ ప్రథమ, మిర్దాపల్లి ద్వితీయ, బాలికల విభాగంలో ఆలూర్ ప్రథమ, కల్లెడి ద్వితీయ, బాలుర వాలీబాల్ పోటీల్లో మిర్దాపల్లి ప్రథమ, ఆలూర్ ద్వితీయ, బాలికల విభాగంలో మిర్దాపల్లి ప్రథమ, ఆలూర్ ద్వితీయ, ఖోఖో బాలుర విభాగంలో గుత్ప ప్రథమ, ఆలూర్ ద్వితీయ, బాలికల విభాగంలో మిర్దాపల్లి ప్రథమ, గుత్ప ద్వితీయ స్థానాలో నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో నరేందర్, పీడీ రాజేష్, పంచాయతీ కార్యదర్శి రాజలింగం, పీడీలు సురేందర్, సుజాత, కవిత, రజనీ, శ్రీనివాస్‌గౌడ్, వీడీసీ సభ్యులు బార్ల ముత్యం, గంగారెడ్డి, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణిం చాలని, క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని బోధ న్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని విజయమేరి పాఠశాలలో సీఎం కప్ క్రీడాపోటీలు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతల కు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి ద్యార్థి దశ నుండే విద్యార్థులు క్రీడాలపై మక్కువ పెంచుకోవాలన్నారు. వి ద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాల గంగాధర్, యోగా మాధవి, పీఈటీ ఉపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.



మోతె పాఠశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి అందజేస్తున్న ఎంపీడీవో



సీఎంకప్ ఫైనల్లో తలపడుతున్న కబడ్డీ క్రీడాకారులు

ఇందిరమ్మ సర్వేను త్వరితగతిన పూర్తి చేయండి



కమ్మర్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్



ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

● బాన్స్‌వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

పెద్దకొడప్‌గల్,డిసెంబరు 12:(ఆంధ్రజ్యోతి):పెద్దకొడప్‌గల్, జుక్కల్ మం డల కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని బాన్స్‌వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులకు సూచించారు. గురువారం పెద్దకొడప్‌గల్, జుక్కల్ మండల కేంద్రాల్లో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథ కాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టినందున సర్వేను వేగిరం చేయాలని సూచిం చారు. ఇక సర్వేలో ముందుగా సొంత స్థలాలు కలిగి ఉన్న వారి వివరాలు గుర్తించాలని సూచించారు.గిరిజన తండాల్లో ఇళ్ల స్థలాలు కలిగి ఉన్న వారు ఉంటే వాటిని పట్టాలు లేకుంటే సంబంధిత అధికారులు అటు వంటి వారిని గుర్తించి వారికి పట్టాలు అందజేయాలని సూచించారు. ఇళ్ల సర్వేలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత తహసీల్దార్‌ను గాని, తనను గాని సంప్రదించి సమస్య పరిష్కరించుకునేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దకొడప్‌గల్ ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి, ఆర్ఐ అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారమే ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టాలని అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్ అన్నారు. గురువా రంకమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూర్, కమ్మర్‌పల్లి, నాగాపూర్ గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భగా మట్లాడుతూ.. గత ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తులమేరకే సర్వే చేపట్టాలని, నిబంధన మేరకు సర్వేచేయాలని సూచించారు. దరఖా స్తుదారుల కుటుంబ వివరాలు, సొంత ఇల్లు లేక అద్దెగృహంలో నివసిస్తు న్నారా ఎంతకాలంగా నివసిస్తున్నారు, సొంత స్థలం ఉందా ఎంత స్థలం ఉందో క్లుప్తంగా పొందుపర్చాలన్నారు. కాగా కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో కమ్మర్‌పల్లి మండలకేంద్రంలో 1154 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు, ఉప్లూర్‌లో 1021 మంది,నాగాపూర్‌లో 299 మం ది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు సర్వే అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఆయన వెంట తహసీల్దార్ అంజనేయు లు, పంచాయతీ కార్యదర్శులు గంగజమున, సంధ్య, నరేందర్, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు వచ్చే అధికారులకు ప్రతీ ఒక్కరు సహకరించాలని మండల ప్రత్యేక అధికారి రాజారాం అన్నారు గురువారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలిం చారు. అనంతరం ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం సూచించిన యాప్‌లో ఇళ్లు లేని నిరుపేదలను నమోదు చేయాలని అధికారులకు తెలిపారు. గ్రామాల్లో ప్రతీఒక్కరు సహకరించి ఇళ్లు లేని నిరుపేదలు లబ్ధిపొందాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో సవితారెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు తదితరులు ఉన్నారు.

బిచ్కుంద: ప్రజాపాలన గ్రామసభలలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖా స్తు చేసుకున్న వాటిని బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి విచారణ చేపట్టా రు. గురువారం మండలంలోని కందర్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తుదారుల స్థితిగతులను సొంతంగా ఇల్లు ఉందా లేదా అనే ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ అర్హులైన పేద ప్రజలందరికి ఇందిరమ్మ పథకం అందేలా ప్రభుత్వ ఆదేవాల మేరకు మండల స్థాయి అధికారులతో పాటు క్షుణంగా విచారణ చేపట్టి ఎంపిక చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ గోపాల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులకు పకడ్బందీగా చేపట్టాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. గురువారం పిట్లంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. పిట్లంలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రజాపాలన దరఖాస్తులలో 2580 మంది లబ్ధిదారులు ఇళ్ల కోసం దరఖాస్తులు చేయడం జరిగిందన్నారు. సర్వేపూర్తి ఆనంతరం నివేది కలు జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో యాదగిరి, కార్యదర్శి బలరాం, ఉన్నారు.

లింగంపేట: లింగంపేట మండలంలోని మెంగారం, శెట్పల్లి, బోనాల్, ఒంటర్‌పల్లి గ్రామాలలో గురువారం డీఆర్‌డీవో సురేందర్ ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటికోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాల ఆధారంగా గ్రామాల్లోకి వెళ్లి వారి ఇంటిని పరిశీ లించి వారి ఆర్థిక స్థితి గతులను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. త్వరలోనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను చేపడు తుం దని ఆయన తెలియజేశారు. కార్యక్ర మంలో ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరి, ఉన్నారు.

అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

మోస్రా,డిసెంబరు12(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ బాధ్యులు, మాజీ ఎమ్మెల్యే ఏ నుగు రవీందర్ రెడ్డి నియోజకవర్గంలోని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నా యకుడు యూనిస్, మోస్రా మండల యూత్ అధ్యక్షుడు ఇంతియాజ్, చందూర్ సాయి సుమన్ రెడ్డిలనుశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యలమంచి లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మంత్రిగణేష్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పాత బాలకృష్ణనస్రుల్లాబాద్ మండలపార్టీ అధ్యక్షుడు నందు పటేల్, ఆయాగ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవులు పొందిన కాంగ్రెస్ అభ్యర్థులకు సన్మానం

ఏర్గట్ల, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో పలు పద వులు పొందిన వారికి కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. అందులో భా గంగా కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియామకమైన దోంచంద గ్రామానికి చెందిన కొరిపెల్లి లింగారెడ్డిని, ఇటీవలే మండల గెలిచిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని, ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన బట్టాపూర్‌కు చెం దిన మహమ్మద్ రఫీని, తొర్తి గ్రామానికి చెందిన బొల్లపల్లి సుమన్ గౌడ్, అలాగే అత్యధికంగా యూత్ సభ్యత్వం నమోదుకు కృషి చేసిన దండెవో యిన సా యిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకు మార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సోమ దేవ రెడ్డి, బద్ధం లింగా రెడ్డి, పన్నాల నర్సారెడ్డి, జీవన్, ముస్కు మోహన్, ఆశిరెడ్డి హన్మంత్ రెడ్డి, జింక అనిల్, పెద్దిరెడ్డి రవి, చిలుక ప్రసాద్, దేశబోయిన చిన్న సంజీవ్, బాలె శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

బోధన్‌రూరల్,డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ స్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్ అన్నారు. గురువారం బోధన్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య వి ద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల నుంచి అనిల్ టాకీస్ చౌర స్తా వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీ డీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, జిల్లా నాయకులు సాయినాథ్, ఆకాష్ కుమార్, శ్రీకాంత్, భీంరావు, సుధాకర్, వనజ, శ్రీయ, రమణిలతో పాటు పాఠ శాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవీపేట,డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లిలో అక్రమం గా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను గురువారం పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ వినయ్ తెలిపారు. స్థానిక వాగు నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌లో తర లిస్తుండగా సంబంధిత ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

పేకాట స్థావరంపై దాడి

● 8మంది అరెస్టు.. 6వేల నగదు స్వాధీనం

రెంజల్,డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడ్‌బిలోలి గ్రామ శి వారులో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ సా యన్న ఆధ్వర్యంలో తన సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేశారు. 8మం ది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి 6వేల నగదును స్వాధీనం చేసుకున్నామ న్నారు. 8మంది పేకాట రాయుళ్లపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నాసిక్ తరలివెళ్లిన పసుపు రైతులు



సహాయాద్రికి తరలివెళ్లిన మనోహరాబాద్ పసుపు రైతు ఉత్పత్తిదారుల సంఘ రైతులు

జక్రాన్‌పల్లి, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి):మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో సహా యాద్రి రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని సందర్శించడానికి గురువారం జక్రాన్ పల్లి మండలం మనోహరాబాద్ జేఎం కేటీఎం పసుపు రైతు ఉత్పత్తి దారుల సంఘం, రైతులు సుమారు 45మంది తరలివెళ్లారు. మహారాష్ట్రలోని ఇంగోలి వద్ద రైతులు దత్తగురు రైతు ఉత్పత్తిదారుల సంఘం, నాసిక్‌లోని సహాయాద్రి రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని సందర్శించడానికి అవగాహన కోసం రైతులు తరలివెళ్ళారు. అక్కడ రైతు ఉత్పత్తిదారుల సంఘాల నిర్మా ణం, వాటి బలో పేతం, వారు నిర్వహిస్తున్న కార్యకలాపాల తెలుసుకోవడానికి సంద ర్శనలో భాగంగా జక్రాన్‌పల్లి మండలంలోని జక్రాన్‌పల్లి, పడకల్, కలి గోట్, మనోహ రాబాద్, ధర్పల్లి మండలం మైలారం గ్రామాలకు చెందిన 45మంది ఉత్పత్తి దారుల సంఘాల రైతులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసా యాధికారి దేవిక జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. వెళ్లిన వారిలో పసుపు రైతుల ఉత్పత్తిదారుల డైరెక్టర్‌లు తిరుపతిరెడ్డి, అల్లూరి సంతోష్, గడ్డం శ్రీనివాస్, భోజన్న, నాగేష్,రాజు, లక్‌పతిరెడ్డి, ఐదు గ్రామాల రైతులు ఉన్నారు.

శివాలయం హుండీ లెక్కింపు

బోధన్‌రూరల్,డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వ ర శివాలయంలో గురువారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండి లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సమర్పించిన హుండి లెక్కింపులో 1,40,794 రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇ న్స్‌స్పెక్టర్ కమల, ఈవో రవీందర్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మహరాజ్ మాట్లాడుతూ భక్తులు ప్రతిరోజు దేవాలయాన్ని సందర్శిస్తే సకల శుభాలు కలుగుతాయన్నారు. నిత్యం శివనామస్మరణ జపిస్తే దోషాలు తొలిగి కోరిన కోర్కెలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జూ నియర్ అసిస్టెంట్ రాములు, అర్చకులు గణేష్ శర్మ, మహేష్ పాఠక్, భూమే ష్, సిబ్బంది సుధాకర్, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని యువకుడి మృతి

కామారెడ్డిటౌన్,డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి పట్టణశివారులోని శా బ్దిపూర్ సమీపంలో గల జాతీయ రహదారిపై ఆగిఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని ఓ యువకుడు మృతిచెందినట్లు దేవునిపల్లి ఎస్ఐ రాజు తెలిపారు.రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన వడ్లనవీన్ (24) కార్పేంటర్‌గా పనిచే స్తున్నాడు. కామారెడ్డి మండలం రామేశ్వర్‌పల్లిలో బుధవారం రాత్రి పనిముగిం చుకుని ఇంటికి తన ద్విచక్రవాహనంపై బయలుదేరాడు.మార్గమధ్యలో శాబ్ది పూర్ సమీపంలో ఎలాంటి పార్కింగ్ లైట్స్ ,సూచికలు లేకుండా ట్రాక్టర్‌ను నిల పడంతో దానికి ఢీకొని నరేష్ అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతు డి తండ్రి వడ్ల నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదుచేసి దర్యా ప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

కామారెడ్డిటౌన్,డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి పట్టణంలోని రైల్వేక మాన్ వద్ద రోడ్డు ప్రమాదంలో వృద్దుడు మృతిచెందినట్లు కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.తాడ్వాయి మండలం దేమికలాన్‌కు చెందిన చెవిటోళ్ల బాలయ్య (60) అనే వృద్దుడు కామారెడ్డి కోర్టురోడ్డు నుంచి రైల్వే క మాన్ వైపు నడుచుకుంటూ వస్తుండగా ఆదారిలోనే వస్తున్న క్రైన్ బాలయ్యను ఢీకొట్టి అతనిపై నుంచి వెళ్లడంతో ఓ కాలు నుజ్జునుజ్జు అయింది. వెంటనే స్థానికులు అతనిని కామారెడ్డి జీజీహెచ్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడని తెలిపారు.మృతుని కుమార్తె సాయిప్రసన్న ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

చేపల జీవన విధానంపై అవగాహన

భీమ్‌గల్, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలకు చెందిన ఫిషరిస్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి ఆదేశానుసారం ఓజేటిలో భాగంగా చేపల జీవన విధానంపై లెక్చరర్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో చేపల మార్కెట్ వద్ద చేపల జీవన లక్షణాలు ఆడ, మాగ చేపలను గుర్తించడం చేపలలోని రకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తనూర్‌లో భజనకీర్తనలతో స్వామివారిని ఊరేగింపుగా తీసుకువస్తున్న స్వాములు

అయ్యప్ప దీక్షతో సన్మార్గానికి బాట

● జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్

పెద్దకొడప్‌గల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప దీక్ష మాలాధారణతో సన్మార్గానికి బాట వేసుకోవడం సంతోషకమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ అన్నారు. జుక్కల్ మండల కేంద్రంలో జరిగిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతు 41 రోజుల పాటు మాల ధరించడంతో మనిషిలోని చెడుగుణాలు బయటకు వెళ్లి ఆ వ్యక్తి సన్మార్గం వైపు పయనిస్తారని తెలిపారు. మాలధారణతో ఆధ్యాత్మిక జీవనం అలవడుతుందని అన్నారు. అనంతరం మల్లన్నగుట్ట మహారాజ్ బసవలింగ అవదూత మహారాజ్ మాట్లాడుతు మాలధారణ చేసుకున్నప్పుడే కాకుండా మాల అనంతరం కూడ భక్తి, సన్మార్గంలో వ్యక్తులు ఉన్నప్పుడే మాల వేసుకున్నందుకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. పడిపూజ సందర్భంగా అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. జుక్కల్ నియోజక వర్గం నుంచే కాకుండా బాన్సువాడ నియోజక వర్గం నుంచి వచ్చిన స్వాములు అయ్యప్పను ఘనంగా పూజించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శంకర్, సాయాగౌడ్, రాజు స్వామి, రాములు సేట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా మెట్ల పూజ

సదాశివనగర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉత్తునూర్‌లో అయ్యప్ప స్వామి మహా మెట్ల పూజ అంగరంగవైభవంగా గురువారం నిర్వహించారు.గురుస్వామి ఆధ్వర్యంలో అందంగా రతాన్ని సిద్ధంచేసి స్వామివారిని రథంపై ఉంచి గ్రామంలోని వీధుల గుండా భజనకీర్తనలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. శ్రీకండేరాయస్వామి ఆలయం వద్ద ఉన్న నీటి కుండిలో స్వామివారికి మహా అభిషేకం నిర్వహించి ఆలయంలో ఏర్పాటు చేసిన మెట్లమండపంలో స్వామివారికి మహా అభిషేకం విశిష్టపూజలు నిర్వహించారు.అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తునూర్ గ్రామ అయ్యప్ప స్వాములు వీడీసీ అధ్యక్షుడు దోడ్లెరవి, సింగిల్‌విండో చైర్మన్ ప్రభాకర్‌రావు, మాజీ సర్పంచ్ సాయవ్వ, రాములు, మాజీ ఎంపీటీసీ రామచంద్రరావు, మాజీ ఉపసర్పంచ్ శివపాటిల్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అయ్యప్ప స్వాములు

జోరుగా పేకాట!



● నియంత్రించడంలో విఫలమవుతున్న పోలీసులు ● సీపీ లేని లోటుతో రెచ్చిపోతున్న నిర్వాహకులు

ఖిల్లా, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి):. జిల్లాలో పేకాటను నియంత్రించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి దాడులు ముమ్మరం చేసినా కట్టడి చేయలేని పరిస్థితి నెలకొంది. దాడుల్లో దొరికిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు తరుచూ పేకాటలో పట్టుబడే నిర్వాహకులపై అప్పటి పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగనేవార్ పీడీయాక్ట్ నమోదు చేస్తానని హెచ్చరించారు. దీంతో జిల్లాలో పేకాట నిర్వహించే వారు వెనుకడుగు వేశారు. జిల్లాలో పేకాటను కొనసాగించలేని నిర్వాహకులు ప్రత్యేకంగా వాహనాల్లో ఇతర రాష్ట్రాలకు తరలించడం మొదలు పెట్టారు. పేకాటకు బానిసలయిన కొందరు ఔత్సహకులు పోలీసుల దాడులతో బెంబేలెత్తిపోయి ఇతర రాష్ట్రాలకు మకాం మార్చి పేకాటను కొనసాగించారు. కొందరు ప్రత్యేకంగా పేకాటరాయుళ్లను విమానాల్లో గోవకు తీసుకెళ్లి పేకాటను ఆడించేవారు. మరికొందరు సరిహద్దు రాష్ట్రమైన మహారాష్ట్రకు తీసుకెళ్లి పేకాటను నిర్వహించే వారు. దీంతో జిల్లాలో పేకాట కొంతకాలంగా సద్దుమణిగింది. ప్రస్తుతం పోలీసు కమిషనర్ కల్మేశ్వర్‌సింగనేవార్ హెచ్చరికతో వెనుకకు తగ్గిన పేకాట నిర్వాహకులు ఆయన లేని లోటుతో తిరిగి రెచ్చిపోయి పేకాట స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. గత రెండు నెలలు కావస్తున్న పోలీసు కమీషనర్‌ను ప్రభుత్వం నియమించక పోవడంతో పోలీసు శాఖ గాడి తప్పుతుంది. పోలీసు కమీషనర్‌తో పాటు పేకాటస్థావరాలపై దాడులు చేయాల్సిన టాస్క్‌ఫోర్స్ బృందం సైతం పేకాటను నియంత్రించే దిశగా దాడులు చేయడం లేదనే ఆరోపణల నేపధ్యంలో పేకాట రాయుళ్లు తమ కార్యకలాపాలను మొదలు పెట్టారు. జిల్లాలో పేకాటపై నియంత్రణ లేకపోవడంతో కొందరు ఔత్సాహకులు పేకాటను తిరిగి జిల్లాలో కొనసాగిస్తున్నట్లు తెలిసింది. దీంతో జిల్లాలో పేకాట ఊపందుకుంది. జిల్లా కేంద్రంలోని శివారు ప్రాంతాలతో పాటు ధనికవర్గాల వారు నివాసం ఉండే ప్రాంతాల్లో పేకాటను కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ పేకాటను గతంలో జోరుగా కొనసాగించిన వారే తిరిగి నిర్వహిస్తున్నట్లు తెలిసింది. దీంతో ప్రతీరోజు ఒక్కో నిర్వాహకుడు 10నుంచి 30వేల వరకు సంపాదిస్తున్నట్లు సమాచారం. పోలీసులకు అనుమానం రాకుండా ఉండేందుకు కొందరు నిర్వాకులు ముందు గదుల్లో కుటుంబాన్ని ఉంచి వెనుక వైపు గదుల్లో పేకాటను నిర్వహిస్తున్నట్లు చర్చలు జరుగుతున్నాయి. రోజుకు వేలల్లో డబ్బులు సంపాదించేవారు. పేకాట నిర్వహణపై గతంలో ఉన్న పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగనేవార్ పేకాటను నియంత్రించడానికి తమదైన ముద్ర వేశారు. పేకాటస్థావరాలపై దాడులు చేయడానికి ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. సమాచారం అందగానే ఆ బృందాలు పేకాటస్థావరాలపై దాడులు చేసేవారు.సీపీ చేస్తున్న చర్యలు పేకాటరాయుళ్లకు మింగుడు పడలేదు. జిల్లాలో పేకాట ఆడడానికి కొందరు ఔత్సహకుల్లో భయం మొదలైంది. దీంతో పేకాట నిర్వాహకులు పేకాటరాయుళ్లను ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. కాని అందుకు భిన్నంగా పరిస్థిలు జిల్లాలో ఉండడంతో జిల్లాలో నిర్వాహకులు పేకాటను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఇతర రాష్ట్రాలకు వెళ్లి పేకాట ఆడే వారిని తిరిగి జిల్లాలోనే ఆడే విధంగా కృషి చేస్తున్నారు. సీపీ లేని లోటు ఉండడం వల్ల పేకాటరాయుళ్లకు భరోసా కల్పిస్తూ వారిని మచ్చిక చేసుకుంటున్నట్లు తెలిసింది. వీరికి పోలీసు శాఖలో పని చేసే కొందరు అభయహస్తంతో వారి సహకారం కూడా కూడగట్టుకుని పేకాటను నిర్వహిస్తున్నారు.

ప్రత్యేక విమానంలో గోవాకు..

జిల్లాలో పేకాటను నిర్వహిస్తున్న కొందరిని అప్పటి పోలీసు కమిషనర్ కల్మేశ్వర్‌సింగనేవార్ వారిని పిలిచి హెచ్చరించడంతో వారు కొన్నిరోజులుగా జిల్లాలో పేకాట నిర్వహణకు దూరంగా ఉన్నారు. జిల్లాలో పేకాటను కొనసాగించలేమనుకున్న వారు కొందరు ఔత్సాహకులను ఏకంగా ప్రత్యేక విమానంలో గోవా లాంటి ప్రాంతాలకు తరలించడం మొదలుపెట్టారు. ఇలా జిల్లా నుంచి ఔత్సహకులు పెద్దఎత్తున గోవాకు వెళ్లే వారు. ప్రతీరోజు హైదరాబాద్‌కు ఇక్కడి నుంచి కార్లలతో పేకాటరాయుళ్లను తరలించి అక్కడి నుంచి గోవాకు విమానంలో తీసుకెళ్లేవారు. ఈ క్రమంలోనే గతంలో ఓ మండలానికి చెందిన ప్రజాప్రతినిధి అక్కడ మృత్యువాత పడడంతో గోవాకు వెళ్లడం మానివేశారు.

● సీపీ లేకపోవడంతో..

పోలీసు కమిషనర్ కల్మేశ్వర్‌సంగనేవార్ బదిలీ కావడంతో పేకాట నిర్వాహకులు తిరిగి జిల్లాలో పేకాటను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. అందుకోసం శివారు కాలనీల్లో ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు అత్యాధినిక ఇళ్లను అద్దెకు తీసుకుని పేకాటను నిర్వహిస్తున్నట్లు సమాచారం. పైగా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సైతం పేకాటస్థావరాలపై దాడులు చేయడానికి శ్రద్ధ చూపకపోవడంతో కూడా పేకాటను జిల్లాలోనే కొనసాగిస్తున్నారు.

కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్

రెంజల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కీటక జనిత వ్యాధులపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్ అన్నారు. గురువారం మండల ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులతోపాటు ల్యాబ్‌ను పరిశీలించారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్య సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కీటక జనిత వ్యాధులపైన ఆశా వర్కర్లకు, సిబ్బందికి సలహాలు, సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల వచ్చే వ్యాధులు డెంగ్యూ చికెన్ గున్యా, జికా, వెస్ట్ నైల్ వైరల్, ఫైలేరియా, జపానిస్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. దోమల కాటు వ్యాధులలో తీవ్రత ఉంటుందని అన్నారు. దోమల నివారణ చాలా ముఖ్యమన్నారు. నిలిచిపోయిన నీటిని వెంటనే తొలగించాలని, దోమలు సాధారణంగా నిల్వ నీటిలో వృద్ధి చెందుతాయని అన్నారు. ఇంటిలో ఉండే పూల కుండీలు, వాటర్ కూలర్‌లలో నీటిని క్రమం తప్పకుండా మార్చుకోవాలన్నారు. లేకపోతే దోమలు వృద్ధి చెందుతాయన్నారు. నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్. సలీం, ఆరోగ్య విస్తీరణ అధికారులు శ్రావణ్ కుమార్, కరిపె రవీందర్, రాణి, మహనంది, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్

బాల్కొండ క్రీడాకారులు ఒలంపిక్స్ స్థాయిలో రాణించాలి

● తెలంగాణ కోఆపరేటీవ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి


క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న మానాల మోహన్‌రెడ్డి

ముప్కాల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రీడల్లో రాణించి గ్రామీణ స్థాయి నుంచి ఒలంపిక్స్ స్థాయిలో ఎదిగి సీఎంకాంక్షను నెరవే ర్చాలని తెలంగాణ కోఆపరేటీవ్ చైర్మన్ మానాలమోహన్‌రెడ్డి అన్నారు. బా ల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన సీఎం కప్ టోర్నీ గురువారం ముగిసింది. ఈక్రీడలకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ కోఆపరేటివ్ చైర్మన్ మానాలమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో విద్యా, వైద్య రంగాల్లో ముందుకు దూసుకుపోతోందని, క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్రాన్ని విద్యారంగంలో అగ్రగామిగా నిలపడానికి డీఎస్సీని నిర్వహించమే కాకుండా సకాలంలో వారికి ఉత్తర్వులు ఇచ్చి ఉపాధ్యాయులకు ఆర్డర్స్ ఇచ్చి విధులలో చేరే విధంగా చేశారన్నారు. విద్యారంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాల్కొండ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారాన్ని అందించేందుకు ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈక్రీడల్లో సుమారు 30 జట్లు పాల్గొనగా క్రీడాకారులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను యోగా అథ్లెటిక్స్ అంశాలలో తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. చివరిరోజు మహా తెలంగాణ మోడల్ స్కూల్; సెయింట్ ఏ ఎస్ పాఠశాల విద్యార్థులు యోగాలో ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్‌రెడ్డి, ఎంఈవో రాజేశ్వర్, క్రీడల ఆర్గనైజర్ రాజ్‌కుమార్, మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

లింగ నిర్ధారిత వీర్యంతో పశువులకు కృత్రిమ గర్భధారణ

● కమ్మర్‌పల్లి మండల పశువైద్యాధికారి రాజేశ్వరరావు





కమ్మర్‌పల్లిలో పశువుకు కృత్రిమ గర్భధారణ చేస్తున్న పశువైద్యాధికారులు

కమ్మర్‌పల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రైతులు తమ పశువులు ఆవులు, పాడి గేదెలకు ఆడ దూడలు పుట్టాలంటే లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించాలని కమ్మర్‌పల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజేశ్వరరావు చెప్తున్నారు. అమెరికాలో మొదటి సారిగా కనుగొన్న ఈ నూతన సాంకేంతికతను ప్రస్తుతం మన ప్రభుత్వం రాష్ట్రీయ గోకు ల్ మిషన్ సహకారంతో తగు సబ్సిడీ అందిస్తున్నదని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచిస్తున్నారు.

లక్ష్యాలు: నూతన సాంకేతికతను తక్కువ ఖర్చుతో రైతు ముంగిటచేర్చి 9శాతం కచ్చితత్వంతో అధిక పాలదిగుబడి సామర్థ్యం గల మేలు జాతి ఆడదూడలను పుట్టించి పాడిరైతుల ఆదాయం పెంచడం, తక్కువ సమయంలో గ్రామాలలో మేలుజాతి పశుసంపద అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోంది.

లాభాలు: ప్రస్తుత కృతిమ్ర గర్భధారణ కోసం వినియోగిస్తున్న సాధారణ వీర్య నాలికల ద్యార 50శాతం వరకు మాత్రమే ఆడ దూడలు పుట్టే అవకాశం ఉంది. కానీ లింగ ని ర్ధారిత వీర్య నాలికల ద్వారా 90 శాతం కంటే ఎక్కువ మేలుజాతి ఆడదూడలు పుట్టి మంద లో ఆవులు, గేదెల సంఖ్య పెరిగి రైతులకు పశుపోషణ మరింత లాభసాటిగా మారుతుంది. పాడిరైతులు మగ దూడల నివారణ నుంచి తప్పించుకోవచ్చు.

సాంకేతికత: పశులకు కృత్రిమ గర్భధారణకోసం మేలు జాతి దున్నల నుంచి వీర్యాన్ని సేకరించి దానిలో ఆడదూడలు పుట్టించే శుక్ర కణాలను వేరుచేసి లింగ నిర్ధారిత వీర్యనాలిక లు తయారు చేస్తారు.

లభ్యమయ్యే జాతులు: గేదెల్లో ముర్రజాతి గేదెలు, ఆవుల్లో సాహివాల్, గిరి, హెచ్ ఎఫ్, జెర్సీ సంకర జాతి జాతులు పశువులు.

సబ్సిడీ వివరాలు: ఒక లింగ నిర్ధారిత వీర్య నాలికల ధర రూ.675 కాగా, సబ్సిడీ రూ.425, రైతువాటా రూ.250.

రైతువాటా తిరిగి చెల్లించు సందర్భాలు: ఒక పశువుకు వరుసగా రెండు ఎదలను లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూడుకట్టకపోతే రైతు రెండుసార్లు చెల్లించిన వాటా ధనంలో 500 తిరిగి రైతు అ కౌంట్‌లో తెలంగాణ పశుగణాభివృద్ధి (టీజీఎల్‌డీఏ) సంస్థ జమ చేస్తుంది. మొదటి కృత్రిమ గర్భధారణ విఫలమై రెండో కృత్రిమ గర్భధారణ ద్వారా మగ దూడ జన్మిస్తే రూ.250 తిరిగి జమఅవుతాయి. మొదటి లింగ నిర్ధారిత వీర్యంతో మగదూడ జన్మిస్తే డబ్బులు తిరిగి ఇవ్వబడవు.

అమలు విధానం: కేంద్రప్రభుత్వం ప్రయోజిత పథకం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా అన్ని మండలాల పాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు,గోపాలమిత్రులవద్ద లింగనిర్ధారిత వీర్యకనాలికలు అందుబాటులో ఉంటున్నాయి.

1. పాడిపశువు ఎదకు వచ్చినప్పుడు సరైన సమయంలో దగ్గరలోని కృత్రిమ గర్భధారణ నిపుణులను సంప్రదించాలి.

2. వారు మీ వివరాలతోపాటు మీ పశువు చెవి పోగు నెంబరు. ఇతరత్ర విరాలు నమోదు చేసుకుని లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేస్తారు.

3. కృత్రిమ గర్భధారణ చేసిన తర్వాత ఉపయోగించే లింగ నిర్ధారిత వీర్యనాలికలను రైతులకు పూర్తి భరోసా నిమిత్తం అందజేస్తారు. గోపాల మిత్ర యాప్‌లో పొందుపరుస్తారు.

4. కృత్రిమ గర్భధారణ చేసిన 90 రోజుల్లో చూడి పరీక్షలు చేయించుకోవాలి. దూడ పుట్టిన 15 రోజులలోపు కృత్రిమ గర్భధారణ నిపునులకు పూర్తి వివరాలు అందించాలి.

గర్భాధారణ రేటు పెంచడానికి సూచనలు:

1. సాధారణ వీర్య నాలికలు 20 మిలియన్ శుక్రకణాలు ఉంటే లింగ వీర్య నాలికలు రెండు నుంచి 4 మిలియన్ల శుక్రకణాలు మాత్రమే ఉంటాయి అవి వేరుచేయు సమయంలో కొన్ని దెబ్బతింటాయి.

2. సాధారణ వీర్యంతో గర్భదారణ రేటు 40 నుంచి 50 శాతం ఉంటే లింగనిర్ధారిత వీర్యం 30 నుంచి 40 శాతం ఉంటుందని పరిశోధనలో తెలింది.

3. ఈ సమస్యను అధిగమించడానికి ఎద సమయంలో కృత్రిమ గర్భదారణ చేయించిపాడి రైతులు నిపుణుల సూచనలు, సలహాలు పాటించాలి.

4. మూడు ఈతల ఆరోగ్యవంతమైన ఎటువంటి గర్భకోశ వ్యాధులు లేని క్రమం తప్పకుండా ఎదకు వచ్చే పశువులను రైతులు ఎంచుకోవడం శ్రేయస్కారమని నిపుణులు చెప్తున్నారు.

సంక్షోభంలో పాడి పరిశ్రమ!

● పెరుగుతున్న నిర్వహణ వ్యయం ● గిట్టుబాటు కాని ధరలు ● పాడి రైతులకు తప్పని నష్టాలు



కోటగిరిలో నిర్వహిస్తున్న డెయిరీ

కోటగిరి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): అమ్మాలంటే అడవి.. కొనాలంటే కొరివి అన్న చందంగా మారింది పాడి రైతుల పరిస్థితి. పాలకేంద్రాల్లో ధరలు పెరగకపోవడం, పశుగ్రాసం, పచ్చిమేత కొరతతోపాటు దాణా ధరలు విపరీతంగా పెరడంతో పాడి పోషణ వ్యయం పెరిగి పాడి రైతులు నష్టాల పాలవుతున్నారు. పెరుగుతున్న ఖర్చులు భరించలేక పశువులను అమ్ముకుంటున్నారు. పదేళ్ల కిందట వరకు పాడి పరిశ్రమ రైతులకు దాణాతో పాటు పశుగ్రాసం రేట్లు తక్కువగా ఉండడంతో పాటు గ్రామాలలో బీడు భూములు ఉండడంతో పచ్చి మేతకు ఇబ్బంది లేకుండా ఉండేది. పాల రేటు తక్కువగా ఉన్నప్పటికీ పాల దిగుబడి ఎక్కువగా ఉండడం నిర్వహణ ఖర్చు అంతగా లేకపోవడంతో లాభాల బాటలో నడిపారు. ఇటీవల కాలంలో పాల ధరలు పెరగకపోవడంతో నిర్వహణ భారం పెరిగిందని పాడి రైతులు అంటున్నారు.

● పెరగని పాల ధరలు

గతంలో పాడి పరిశ్రమ నిర్వహణలో లాభాలు ఎక్కువగా ఉండడంతో పాడి రైతులు ఇతర రాష్ట్రాల నుండి మేలైన జాతుల గేదెలను ఎక్కువ రేటుకు కొనుగోలు చేసి తీసుకువచ్చారు. వాటి నిర్వహణ కోసం రైతులు వారికి ఉన్న భూముల్లో లక్షలు ఖర్చు చేసి షెడ్లు, నీటి వసతి, పచ్చిగడ్డి పెంచడం వంటి ఏర్పాట్లు చేసుకున్నారు. కొందరు పాలను హోటళ్లు, గృహ అవసరాలకు లీటరు రూ.70 వరకు విక్రయిస్తుండగా గ్రామాల్లో ఉన్న పాల కేంద్రాలు డైరీలకు విక్రయిస్తున్న పాడిరైతులు తమకు వారిచ్చే రేటు గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం స్థానికంగా రైతుల నుంచి సేకరిస్తున్న పాల ధరలను శాతాన్ని బట్టి లీటరుకు 40 నుంచి 45 రూపాయల వరకు చెల్లిస్తున్నారని ఎక్కువ శాతం ఫ్యాట్ వస్తే మాత్రం 50 రూపాయల వరకు ధర పలుకుతుందని రైతులు అంటున్నారు. కానీ బహిరంగ మార్కెట్లో ఇదే పాలను 70 నుంచి 80 రూపాయల వరకు విక్రయిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

● పెరిగిన దాణా ధరలు

గతంతో పోలిస్తే ప్రస్తుతం పశుగ్రాసం దాణా ధరలు రెట్టింపు అయ్యాయని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులకు కావాల్సిన ఎండుగడ్డి మోపు 70 నుండి వంద రూపాయల వరకు, తౌడు క్వింటాలుకు 3వేల రూపాయలు, మినప పొట్టు 3వేలు, పెసర పొట్టు 4వేలు, గోధుమ పొట్టు 5వేల వరకు ఉండడంతో పాడి రైతులు పశువులకు దాణాలు కొనలేని పరిస్థితి నెలకొంది. దీంతో డైరీల నిర్వహణ భారంగా ఆర్థికంగా చితికిన పడి నష్టాల పాలవుతున్నారు. కొద్దిమంది రైతులు ఈ పాడి పోషణ భరించకలేక తక్కువ ధరలకు తమ పశువులను అమ్ముకుంటున్నారు. కొందరు అధిక ధర పెట్టి పశుగ్రాసం కొనుగోలు చేసి పాడి పరిశ్రమ నిర్వహిస్తున్న పాడి కేంద్రాలు, డైరీ యాజమాన్యాలు ధరలు పెంచకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాయంటున్నారు. పాడి రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం, బ్యాంకు అధికారులు సబ్సిడీపై రుణాలు, దాణా అందించేలా చూడాలని పాడి రైతులు కోరుతున్నారు.

పశుపోషణ భారంగా మారింది

● హంగర్గ శ్రావణ్, కోటగిరి



గతంతో పోలిస్తే ప్రస్తుతం పశుపోషణ చాలా భారంగా మారింది. గడ్డి, దాణా ధరలు రెట్టింపు అయ్యాయి. పాల కేంద్రాల్లో లీటరు ధర 50 రూపాయలు మించడం లేదు. మా దగ్గర పాలను తీసుకెళ్లి కోటగిరి, బోధన్ వంటి ప్రాంతాలో 70 రూపాయల వరకు విక్రయిస్తూ లాభాలు వారు పొందుతున్నారు. నిర్వహణ ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

జీతం సరిపోవడం లేదు..

● బబ్లు, బిహారీ



తెలంగాణ ప్రాంతంలో పాడి పరిశ్రమలో పనిచేసేందుకు వచ్చా. ఇక్కడి కూలి గిట్టుబాటు కావడం లేదు. రోజుకు ఉదయం, సాయంత్రం సుమారు 70 లీటర్ల పాలు తీయడంతో పాటు డైరీలో ఇతరత్రా పనులు చేసినా తమకు గిట్టుబాటు కూలి రావడం లేదు. ప్రభుత్వం పాల ధరలను పెంచితే తమకు కూలీ వేతనం పెరిగే అవకాశం ఉంటుంది.


పశువుల కోసం పొలంలో పెంచుతున్న పచ్చిగడ్డి


కొనుగోలు చేసిన వరిగడ్డి


డైరీ కేంద్రంలో గోపాల మిత్ర సేవలు అందిస్తున్న దృశ్యం



యూనివర్సిటీలో వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న వీసీ

చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమే

● టీయూ వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు

డిచ్‌పల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమేనని తెలంగాణ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ యాదగిరిరావు అన్నారు. గురువారం ఇంటర్ కాలేజీ వాలీబాల్ పోటీలకు వీసీ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, క్రీడాకారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ పోటీల్లో 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్ పోటీల్లో విన్నర్‌గా మహిళ విభాగంలో జీజీ కాలేజీ, రన్నర్‌గా సీసీడబ్ల్యు, వాలీబాల్ బాలుర విభాగంలో విన్నర్‌గా తెలంగాణ విశ్వవిద్యాలయం, రన్నర్‌గా గిరిరాజ్ కళాశాల నిజామాబాద్ నిలిచారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మాదవకృష్ణ, ఆర్గనైజర్ సెక్రెటరీ డాక్టర్ నేత, ఫిజికల్ డైరెక్టర్ బాలమణి, రమా, రూప, అంజలి, అనిల్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడల ద్వారా స్నేహభావం పెంపొందుతుంది

డిచ్‌పల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): క్రీడల ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం పెంపొందుతుందని, ప్రతీ క్రీడాకారుడు ఓటమిని గెలుపుగా స్వీకరించి ముందుకు వెళ్తె విజయం తథ్యమని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఏడవ పోలీస్ బెటాలియన్ కామండెంట్ సత్యనారాయణ అన్నారు. సీఎం కప్ క్రీడాకారులు మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి పాఠశాలలో విజేతలకు వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సీతయ్య, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ చాందయ్య, వీడీసీ సభ్యులు యాదగిరి, లింగం, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి టీటీడీసీని సందర్శించిన పీడీ

డిచ్‌పల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ టీటీడీసీ కేంద్రాన్ని డీఆర్‌డీవో పీడీ సాయాగౌడ్ గురువారం ఇంజనీరింగ్ అధికారులతో సందర్శించారు. గత ఆరు నెలలుగా ఎలాంటి శిక్షణ లేక మూసి ఉన్న టీటీడీసీ కేంద్రంపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో ఆయన ఈ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో టీటీడీసీ కేంద్రంలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించే విధంగా కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులతో పీడీ వివరించారు. ఈ మేరకు జిల్లా డైరెక్టర్ నారాయణ, కలెక్టర్ టీటీడీసీ కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగితెలుసుకున్నారు. వెంటనే నిరుద్యోగులకు శిక్షణ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆచార్యుల ఉద్యోగ విరమణ వయస్సు 65 ఏళ్లకు పెంచాలి

డిచ్‌పల్లి, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న ప్రొఫెసర్‌ల వయస్సును 60నుంచి 65ఏళ్లకు పెంచాలని టుటా అధ్యక్షుడు పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ యూనివర్సిటీ అసోసియేషన్ తరఫున వీసీ యాదగిరి ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యలో 12 విశ్వవిద్యాయాలు ఉన్నాయని, ఇందులో 2817 మంది ప్రొఫెసర్‌ల పోస్టులకు గాను 257 మాత్రమే పని చేస్తున్నారని, బోధనతో పాటు పరిశోధనలో వెనుకబడి ఉన్నాయని, ప్రతీనెల ఉస్మానియా, జెఎన్‌టీయు, కాకతీయ, తెలంగాణ, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయాల్లో ఇద్దరు, ముగ్గురు చొప్పున పదవీ విరమణ చేస్తున్నారని, భవిష్యత్‌లో విశ్వవిద్యాలయాల్లో న్యాక్ గ్రేడ్ అర్హత కోల్పోతున్నారని వాపోయారు. ప్రభుత్వం వెంటనే కొత్త కమిషన్ ఏర్పాటు చేసి విశ్వవిద్యాలయాల పదవీ విరమణ వయస్సు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు డాక్టర్ సత్యనారాయణరెడ్డి, నాగరాజు, చంద్రశేఖర్, అరుణ, అపర్ణ, హారతి, బాలకిషన్, కిరణ్మాయి పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి ఎంపిక

డిచ్‌పల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో సమన్వయకర్త ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి అంతర్జాతీయ సదస్సుకు ఎంపికయ్యారని, ఒడిస్సా రాష్ట్రంలోని తమ్మల్‌పూర్‌లో ఈనెల 14నుంచి 18వ తేదీ వరకు జరిగే అంతర్జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్రం నుంచి రవీందర్‌రెడ్డి ఎంపికయ్యారని డాక్టర్ సంగ్రం కెసారి ఛైర్‌పర్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో 28 అంశాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 400మంది ప్రతినిధులు హాజరవుతారని కేసరి తెలిపారు.

క్రీడాకారులకు అభినందన

డిచ్‌పల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో మూడు రోజులుగా సీఎం కప్ వాలీబాల్ క్రీడాపోటీలో విజేతలుగా నిలిచిన సుద్దులం గ్రామ క్రీడాకారులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి మెమోంటోను బహూకరించి అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు.

జిల్లా స్థాయిలో క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

సిరికొండ, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయిలో జరిగే క్రీడాపోటీల్లో క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి మండలానికి మంచి పేరు తీసుకరావాలని ఎంపీడీవో మనోహర్‌రెడ్డి క్రీడాకారులను కోరారు. మూడు రోజుల పాటు మండల కేంద్రంలో జరిగిన సీఎం కప్ క్రీడల ముగింపు సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుతులను, అందజేశారు. వాలీబాల్ కొండూర్, పోత్నూర్ ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. కబడ్డీలో మెన్ విభాగంలో మూషీర్‌నగర్, మెట్టు తండా, మహిళల విభాగంలో గడ్కోల్, చీమన్‌పల్లి గ్రామాల జట్లు బహుమతులను అందుకున్నారు. కో కో మెన్ విభాగంలో సిరికొండ, తూంపల్లి ప్రథమ, ద్వితీయ, మహిళల విభాగంలో చీమన్‌పల్లి, తూంపల్లి జట్లు షీల్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రావు, ఎంఈవో రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి, జిల్లా నాయకులు ఎర్రన్న, సంతోష్‌నాయక్, చందర్ నాయక్, ఆసీఫ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, ప్రతిభ పాఠశాల ప్రిన్స్‌పాల్ హరీష్, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

భూ కబ్జాపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

సిరికొండ, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గడ్కోల్ గ్రామ శివారులో తాము సాగు చేసుకుంటున్న గల సర్వేనెంబర్ 102 స్థలాన్ని ఒంటిప్ప తండాకు చెందిన వారు తమను బెదిరించి ఆక్రమించుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. గురువారం తహసీల్దార్ రవీందర్‌రావుతోపాటు పోలీస్‌స్టేషన్‌లో పట్టాలు పొందిన రైతులు ఫిర్యాదు చేశారు. కబ్జాదారుల నుంచి తమ భూములను కాపాడి తమకు అప్పగించాలని వారు తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

14న సబ్‌జూనియర్ హ్యాండ్‌బాల్ ఎంపిక

సుభాష్‌నగర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ సబ్‌జూనియర్ బాలుర ఎంపికలు ఈనెల 14వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కారర్యదర్శులు గంగమోహన్, చక్రు, పింజ సురేందర్‌లు తెలిపారు. జిల్లా పరిషత్ హైస్కూల్ కల్లెడి గ్రామంలో ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు 1-1-2010 తర్వాత జన్మించినవారై ఉండాలన్నారు. ఉదయం 10గంటల వరకు జనన ధ్రువీకరణ పత్రంతోపాటు ఆధార్ వెంట తెచ్చుకోవాలన్నారు. వివరాలకు 9642535535, 9440441757 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

నగరానికి చేరుకున్న గోరక్షణ పాదయాత్ర

● ఘనస్వాగతం పలికిన భక్తులు

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): హిందూ సంప్రదాయంలో సకల దేవతలకు నిలయంగా భావించే గోవును రక్షించాలని జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుకుంటూ నిర్వహిస్తున్న గోరక్షణ పాదయాత్ర గురువారం నగరానికి చేరుకుంది. గో సేవ సమితి, ఆర్‌ఎస్‌ఎస్, హిందూ సంస్థలు పాదయాత్ర చేస్తున్న అఖిల భారత గోసేవ వ్యవస్థాపకుడు బాలకృష్ణ గురుస్వామికి ఘనంగా స్వాగతం పలికారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కొనసాగుతున్న ఈ మహాపాదయాత్రలో గోవును జాతీయ ప్రాణిగా ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా గోరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని దేశవ్యాప్తంగా 21వేల కిలోమీటర్లు పాదయాత్రలో భాగంగా నగరానికి వచ్చిన స్వామిని సంస్థలు స్వాగతం పలికి కంఠేశ్వర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంఠేశ్వర్ నుంచి బయలుదేరిన మహాపాదయాత్ర నగరంలోని పలు వీధులగుండా భక్తుల గోరక్షణ నినాదాలతో సాగింది. యాత్రకు అడుగడుగునా భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గంగాస్థాన్ ఫేస్-2లోగల ఉత్తర తిరుపతి క్షేత్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ.. గోవులు సాత్విక జీవులని వాటిని పరిరక్షించి భావితరాల వారికి అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు.



స్వాగతం పలుకుతున్న దృశ్యం

దేశవ్యాప్తంగా గతంలో ఎన్నో గోవులు ప్రతీ ఇంట ఉండేవని ఇప్పుడు వాటి సంఖ్య ఏటికి ఏడు తగ్గిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోవులను రక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రతి ఇంటా గోవును పెంచే విధంగా ఆలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోసేవా ప్రముఖులు రామారావు, ఇందూరు వెంకటశ్రీనివాస్, గోసేవా అధ్యక్షుడు రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సమీకృత కలెక్టరేట్‌లో ఆయా ప్రభుత్వ శాఖల కార్యాలయాలను గురువారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా విద్యా, వైద్య ఆరోగ్య, పౌరసరఫరాలు, సహకార, పరిశ్రమలు, తదితర శాఖల కార్యాలయాలను సందర్శించి అధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. వివిధ పనుల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలతో సామరస్యంగా వ్యవహరిస్తూ సంతృప్తికరంగా సేవలు అందించాలన్నారు. కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

క్రమ శిక్షణతోనే ఉన్నత స్థాయికి

● జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్

ధర్పల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగినప్పుడే ఉన్నత స్థానాలను అధిగమిస్తారని ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులపై ఎంతుందో తల్లిదండ్రులపై కూడా అంతే ఉందని ఆయన అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. హాజరుశాతం పెంచే విధంగా విద్యార్థులు చూడాలన్నారు. పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా తయారు చేసిన 90 రోజుల ప్రణాళిక గురించి ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు సురేష్‌బాబు, హరిత, లాబిశెట్టి మహేష్‌కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఎన్నికైన బాపూజీ వచనాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎన్నికల అధికారి ఎంఎస్ ఆచార్య నూతన కార్యవర్గానికి ప్రశంసాపత్రాన్ని అందజేసి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బాపూజీ వచనాలయ అధ్యక్షుడు గడ్డం భక్తవత్సలం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన బాపూజీ వచనాలయాన్ని డిజిటల్ లైబ్రెరీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు వేధికగా నిలబడి వారిని ఉత్తమ విద్యార్థులుగా, ఉద్యోగులుగా ఈ లైబ్రెరీ ద్వారా తీర్చిదిద్దుతామన్నారు. అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా మెటీరియల్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు పులిజైపాల్, నారాయణ, కార్యదర్శి మీసాల సుధాకర్ రావు, కోశాధికారి గంగాధర్‌రావు, ఉపాధ్యక్షులు దేవిదాస్, అశోక్, సంయుక్త కార్యదర్శి సాంబయ్య, దత్తాద్రి, సభ్యులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఈనెల 10 నుంచి 12 వరకు సీఎం కప్ అర్బన్ పోటీలలో భాగంగా నిర్వహించిన అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగా పోటీలలో నగరంలోని విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులు చత్తా చాటారు. అన్ని విభాగాలలో పాఠశాల విద్యార్థులు సత్తా చాటి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ జైసింహాసాగౌడ్, కరస్పాండెంట్ కవితారెడ్డిలు అభినందించారు.

ఆరో రోజుకు సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్ష

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న దీక్ష గురువారం ఆరవ రోజుకు చేరింది. ఆరవ రోజు సమ్మెలో భాగంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు టి కప్పులతో నిరసన తెలిపారు. తమ సమస్యలు సీఎం దృష్టికి వెళ్లేంతవరకు వినూత్న రీతిలో నిరసనలు తెలుపనున్నట్లు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ దీక్షకు సీసీఎస్ ఉపాధ్యాయ అధ్యాపక ఎమ్మెల్సీ అభ్యర్థి సీసీఎస్ కృష్ణారావు మద్దతు తెలిపారు.

ముగిసిన మండల స్థాయి క్రీడలు

మోపాల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): గత రెండు రోజుల నుంచి మండలంలోని మల్లారం గ్రామంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు గురువారంతో ముగిశాయి. మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌లో పోటీ పడ్డారు. విజేతలుగా బాలుర విభాగంలో ఫుట్‌బాల్‌లో జడ్పీ హెచ్‌ఎస్ తిర్మన్‌పల్లి మొదటి స్థానం, బాలికల విభాగంలో ఖోఖోలో జడ్పీహెచ్‌ఎస్ తిర్మన్‌పల్లి మొదటి స్థానం, బాలుర విభాగంలో కబడ్డీ జడ్పీహెచ్‌ఎస్ మల్లారం మొదటి స్థానం, బాలికల విభాగంలో కబడ్డీలో జడ్పీహెచ్‌ఎస్ మల్లారం మొదటి స్థానం, బాలుర విభాగంలో ఖోఖోలో జడ్పీహెచ్‌ఎస్ మల్లారం మొదటి స్థానం, బాలీబాల్‌లో బాలుర విభాగంలో జడ్పీహెచ్‌ఎస్ మల్కాపూర్ మొదటి స్థానంలో నిలిచారు. గెలిచిన క్రీడాకారులకు మండల స్థాయి అధికారులు బహుమతులను ప్రదానం చేశారు.

ఎమ్మెల్సీ కవితకు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదు

● జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బీసీలను విస్మరిస్తుందని ఎమ్మెల్సీ కవిత మాట్లాడటం హాస్యాస్పదమని బీసీల గురించి మాట్లాడే హక్కు ఆమెకు లేదని జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను వంచించిన పార్టీ బీఆర్‌ఎస్ అని పదేళ్ల పాలనలో రాజకీయంగా, ఆర్థికంగా బీసీలను అనగదొక్కారని అన్నారు. కొంత మందికి బర్రెలు, గొర్రెలు, చేపపిల్లలు ఇచ్చి బీసీలను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. గొర్రెలు, బర్రెలు, చేపల పంపిణీలో ఎంత అవినీతి జరిగిందో అందరికి తెలుసన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో బీసీ బంధు ఇవ్వలేదని, బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు కూడా ఇవ్వలేదన్నారు. పదేళ్లలో ఎంత మంది బిసిలకు రుణాలు ఇచ్చారో కవిత సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో బీసీల అభ్యున్నతికి ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, మంత్రివర్గంలో కూడా బీసీలకు పెద్దపీట వేసిందన్నారు. ప్రస్తుతం కులగణన కూడా కాంగ్రెస్ పార్టీ బీసీల రాజ్యాధికారం కోసం చేస్తుందన్నారు. బీఊలపై కవిత కపట ప్రేమను బీసీలంతా గ్రహిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ప్రీతమ్, దిగంబర్, తదితరులు పాల్గొన్నారు.

శవపేటిక అందజేత

మోపాల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఠాణాకుర్దు గ్రామానికి చెందిన రఘుపతిరెడ్డి విజయలు తమ కూతురు ప్రజ్ఞారెడ్డి జ్ఞాపకార్థం గ్రామానికి శవపేటికను అందజేశారు. గురువారం గ్రామ పెద్దలకు కుటుంబ సభ్యులు శవపేటికను అందజేశారు. ఇటీవల మరణించిన ప్రజ్ఞారెడ్డి జ్ఞాపకార్థం శవపేటిక అందించడం జరిగిందని రఘుపతిరెడ్డి అన్నారు. కూతురు మరణించినప్పుడు శవపేటిక లేకపోవడంతో బాధపడిన మా కుటుంబ సభ్యులు గ్రామంలో శవపేటిక అవసరానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అనంతరెడ్డి, సూర్యరెడ్డి, నాగార్జున, జలేందర్‌రెడ్డి, బుజేందర్, పాపయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

● అయ్యప్ప శరణఘోషతో మార్మోగిన ప్రాంగణం

బోధన్‌రూరల్, డిసెంబరు12 (ఆంధ్రజ్యోతి): ఓం.. ఓం.. ఓం అయ్యప్ప.. శరణం.. శరణం అయ్యప్ప అంటూ శరణఘోషతో అయ్యప్ప స్వాముల పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురువారం బోధన్ పట్టణంలోని విజయసాయి ప్రాథమికోన్నత పాఠశాలలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. 18మెట్లను పూలతో అందంగా అలంకరించి గణపతి, కుమారస్వామి, అయ్యప్ప విగ్రహాలను ప్రతిష్ఠించి పుష్పార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడిపూజకు అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 18మెట్లకు కర్పూర హారతులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో పడిపూజ నిర్వహించారు. పడిపూజకు అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హజరూన భక్తిశ్రద్ధలతో భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, మేనేజర్ చక్రవర్తిలతో గురుస్వాములు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

'రోడ్డు స్థలం కాదు.. రిజిస్ట్రేషన్ ప్లాట్'

సుభాష్‌నగర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న ఆర్‌కే అపార్ట్‌మెంట్ రోడ్డు వివాదానికి సంబంధించిన స్థలం రిజిస్ట్రేషన్ ప్లాట్ అని జన్నేపల్లికి చెందిన స్థల యజమాని నగేష్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్‌కేఆర్ అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వారు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని తన సొంత ప్లాట్‌లో వాళ్ల రహదారిగా చిత్రీకరిస్తూ రాజకీయ రంగు పులుముతున్నారని అన్నారు. వివాదం చేస్తున్న దారిలో తన సొంత ప్లాట్ 219 సర్వే నెంబర్‌లో ఉన్న 20035 గజాల ప్లాట్ తాను 2018లోనే రిజిస్ట్రేషన్ చేసుకున్నానని తన సొంత ప్లాట్ అని అపార్ట్‌మెంట్ వాసులకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు. స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ స్థలంపై కొందరు ఎమ్మెల్సీ కవిత, రాంకిషన్‌రావుల గురించి ప్రస్తావిస్తున్నారని వారికి స్థలంతో వివాదంతో ఎటువంటి సంబంధం లేదని అన్నారు. స్థలానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు మున్సిపల్ కార్పొరేషన్‌లో కట్టిన టాక్స్ సైతం తన వద్ద ఉన్నాయని ఎప్పుడు ఎవరు అడిగిన అన్ని వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.

జోరుగా ఆల్ప్రాజోలం అక్రమ రవాణా!

(ఐదో పేజీ తరువాయి)

నామమాత్రపు దాడులతో మత్తుపదార్థాల అక్రమరవాణా పెరిగిపోతుందనే ఆరోపణలున్నాయి.

ఇటీవల ఉమ్మడి జిల్లాలో పట్టుకున్న ఆల్ఫాజోలం కేసులు

2024 సంవత్సరంలో పెద్దమొత్తంలో పట్టుకున్న ఆల్ఫాజోలం కేసులు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వివిధ ప్రాంతాల్లో దాడులు చేసి ఆల్ఫాజోలంతోపాటు ఇతర మత్తుదార్థాలను పట్టుకొని కేసులు నమోదు చేశారు. ఇటీవల జరిపిన దాడుల్లో ముఖ్యంగా కామారెడ్డిలో 6 కిలోల ఆల్ఫాజోలం పట్టుకున్నారు. కామారెడ్డిలో మరోకేసులో 2కిలోల ఆల్ఫాజోలం పట్టుకోగా, బోధన్‌లో 3.5 కిలోలు, గాంధారిలో 3కిలోల ఆల్ఫాజోలం పట్టుకొని కేసులు నమోదు చేశారు.

సర్కారు బడుల్లో ఉపాధ్యాయుల ఫొటోలు

(ఐదో పేజీ తరువాయి)

ఉపాధ్యాయులు ఉంటే రోజుకు ఒకరు చొప్పున విధులు నిర్వహిస్తూ మిగిలిన వారు డుమ్మాలు కొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమకు బదులుగా విద్యా వలంటీర్లను డబ్బులు ఇచ్చి నియామకం చేసుకొని అప్పుడప్పుడు పాఠశాలలకు వెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మారు మూల గ్రామాలల్లో ఈ ఘటనలు ఎక్కువగా జరుగు తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఫొటోలను పాఠశాలల్లో ప్రదర్శించడం ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్నట్లు తెలిసింది.

ప్రైవేటు పాఠశాలల్లోనూ అమలు చేయాలి..

ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల ఫొటోలను ప్రదర్శించాలని ప్రభుత్వ నిర్ణయం హర్షనీ యమైనప్పటికీ ప్రైవేటు పాఠశాలల్లోనూ ఈ ఆదేశాల ను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రైవేటు పాఠశాలల్లో కనీసం డిగ్రీ పూర్తిచేయని వారు ఉపాధ్యాయులుగా చెలామని అవుతున్నారు. బీఈడీ, టెట్ అర్హతలు ఉన్న వారు మాత్రమే విద్యాబోధన చేయాల్సి ఉండగా చాలా వరకు ఇంటర్, డిగ్రీ పూర్తయిన వారు ప్రైవేటు పాఠశాలల్లో బోధన చేస్తున్నారు. ఇతరుల డిగ్రీ, బీఈడీ సర్టిఫికెట్లను విద్యాశాఖ అధికారులకు సమర్పించి వారి బదులు తక్కువ వేతనంతో పనిచేసే వారితో బోధన చేయి స్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో బోధన విషయంలో తల్లిదండ్రులు ప్రశ్నించే అవకాశాలు తక్కువగా ఉండటంతో వారు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందనే విషయం అధికారులకు తెలిసిన చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

కాలసూచిక ఆవిష్కరణ

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): నూతన ఆంగ్ల కాలసూచికను జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని మల్లారంలోని శ్రీదత్త నిర్మల ఆశ్రమ ఆలయంలో జరిగిన కార్యక్రమంలో 2025 నూతన ఆంగ్ల కాలసూచికను ఆలయ వ్యవస్థాపకులు సాంబయ్య శాస్త్రి, బ్రాహ్మణ సంక్షేమ వేదిక రాష్ట్ర ప్రతినిధి యుగేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతినిధి యుగేందర్ మాట్లాడుతూ బ్రాహ్మణులు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే హక్కులను పొందగలుగుతారని అన్నారు. వేదిక ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్రాల్లో భారీ రాయితీలతో మెట్రో హాస్పిటల్స్, ఆరోగ్య సేవలు, మెట్రో విద్యాసంస్థల్లో రాయితీతో విద్యా సౌకర్యాలు బ్రాహ్మణ సోదరీ సోదరీమణులకు గుర్తింపు కార్డులు అందిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బ్రాహ్మణ సంక్షేమానికి కొందరు దాతలు సహకరిస్తున్నారని ప్రభుత్వం కూడా బ్రాహ్మణులకు తగిన సంక్షేమ పథకాలు అందజేసే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేడు లోక్ అదాలత్ బెంచ్‌ల ఏర్పాటు

నిజామాబాద్ లీగల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో, ఆర్మూర్, బోధన్ కోర్టు ప్రాంగణాలలో శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి పౌరసమాజం సహాయ, సహకారాలు అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఛైర్‌పర్సన్ సునీత కుంచాల అన్నారు. గురువారం జిల్లా కోర్టులోని ఛాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజీపడదగిన క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ దావాలు రాజీపద్ధతిన ఇరు పక్షాలు పరిష్కరించుకోవడానికి చట్టం అనుమతిస్తుందని ఆమె తెలిపారు. చెక్‌బౌన్స్ కేసులు, ప్రభుత్వ ప్రైవేటు రంగ బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్న వారు వారి కేసులను పరిష్కరించుకోవడం వలన ఆర్థిక లబ్ధి ఇరువర్గాలకు చేకూరుతుందని అన్నారు. గృహహింస కేసులు, మెయింటెనెన్స్ కేసులు రాజీ చేసుకోవడం వలన సంబంధిత వారికి అనేక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. కక్షిదారుల మధ్య నెలకొన్న వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే నూతన పరిష్కార వేదిక అత్యుత్తమమని ఆమె తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

సుభాష్‌నగర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నగర మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ పరిశీలించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఇంటింటికి తిరుగుతూ అధికారులను సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎలాంటి తప్పులకు తావులేకుండా అన్ని వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.170	రూ.250	రూ. 275
వెన్‌కాబ్(కిలో)	రూ.175	రూ.255	రూ. 280





బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.80200	రూ.74000	రూ.975

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్ర్కీన్-1 : పుష్ప-2 (10.00, 2.05, 6.10, 10.15)
స్ర్కీన్-2 : ఫియర్ (11.15)
: మిస్ యూ (2.20)
: పుష్ప-2 (5.10, 9.15)
స్ర్కీన్-3 : ప్రణయ గోదావరి (11.10)
: పుష్ప-2 (2.20, 6.25, 10.30)
స్ర్కీన్-4 : పుష్ప-2 (10.00)
: పాని (2.05)
: మిస్ యూ (5.10, 10.35)
: ఫియర్ (8.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : పుష్ప-2 (1.30, 7.00)
స్ర్కీన్-2 : మిస్ యూ (10.40, 1.20, 7.50, 10.30)
స్ర్కీన్-3 : పుష్ప-2 (11.00, 10.00)



దేవి: పాని (11.00, 2.00, 6.00, 9.00)
నటరాజ్ : పుష్ప-2 (హిందీ) (10.00, 2.00, 6.00, 10.00)
విజయ్: పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)
లలితామహల్: మిస్ యూ (11.00, 2.00, 6.00, 9.00)

- నిజామాబాద్ అర్బన్